# పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకై రైతులకు అవగాహన

**- వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై9:** నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలో పత్తి పంటలను పరిశీలించడం జరిగిందనీ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏఈఓ రామకృష్ణ అన్నారు.అనంతరం మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రస్తుతము ఉన్న పరిస్థితుల్లో పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకై కాండానికి బొట్టు పెట్టే కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.కాండం మిద బొట్టు పెట్టడం మోనోక్రోటోఫాస్ 36 శాతం ఎస్ఎల్ తీసుకొని దానిని నీటితో 1:4 నిష్పత్తిలో లేదా ఇమిడాక్లో ఫ్రిడ్ నీరు 1:20 నిష్పతిలో కలిపి ఆ ద్రావణం తో పంట విత్తిన 20,40,60 రోజుల దశలో ప్రత్తి మొక్క కాండానికి మధ్యలో రెండు అంగుళాల మేర బ్రష్ తో పూసి రసం పీల్చు



పురుగులను అదుపులో పెట్టవచ్చు దీనినే కాండం మీద బొట్టు పెట్టటం లేదా కాండానికి మందు పూయటం అంటారు.ఈ విధానం వల్ల ఖర్చు తగ్గడమే పరిసరాలకు పర్యావరణాన్ని కి ఎటువంటి నష్టం జరగదు. ఒక రైతు 4 నుంచి 5 ఎకరాల వరకు ఒక రోజుకు పెట్టవచ్చు.

### రసం పీల్చే పురుగుల నియంత్రణ

రసం పీల్చే పురుగుల నియంత్రణ కోసం అవసరాన్ని బట్టి 1/2 మి.లీ– మెనోక్రోటో ఫాస్,– 2 మి.లీ మిథైల్ డెమటాస్, 0.4గ్రా. –ఇమిడాక్లోఫ్రిడ్, 0.2 గ్రా.ఎసిటామిప్రిడ్, 0.2 గ్రా.–థయో మిథాక్సామ్ ,1.5 గ్రా.– ఎసిఫేట్ లో ఒక దానిని లీటరు నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచేల పిచికారి చేయాలి. తెల్ల దోమ నియంత్రణ చర్యల్లో భాగంగా 2 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 2 మి.లీ ప్రోఫేనోఫాస్ లేదా 1.5 గ్రా.ఎసిఫేట్ లేదా 5.0 మి.లీ– వేపనూనె లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిసేలా పిచికారి చేయాలి. రైతులకు సూచించారు. రైతులు రాము లు. యాకన్న.అల్వాల మధు. వెంకన్న.. శివలింగం. ఏఈఓ కరిష్మా.

## రైతులకు సాగు పంటల యాజమాన్య పద్ధతుల పై అవగాహన సదస్సు





**తొలి అక్షరం/దంతాలపల్లి,జూలై9:** దంతాలపల్లి మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్ర వేత్తలతో రైతులకు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలలో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరి పంటలో స్వల్పకాలిక రకాల విత్తనాల సాగు పై శాస్త్రవేత్త డాక్టర్ గోన్యా నాయక్, జగిత్యాల పరిశోధన స్థానం వానంకాలం పంటలలో కలుపు నిర్వహణ యాజమాన్యంపై శాస్త్రవేత్త డాక్టర్ మాధవి వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ నుండి రైతులకు సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి రాకేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు జి.సందీప్,ఆర్. శిరీష,ఎం.దీక్షిత్ కుమార్ మండల రైతులు పాల్గొన్నారు. అలాగే రైతులకు వ్యవసాయ శాఖ దంతాలపల్లి నుండి ముఖ్య గమనిక ప్రతి మంగళవారము దంతాలపల్లి రైతు వేదిక యందు జరుగు రైతు నేస్తం కార్యక్రమానికి హాజరై వ్యవ సాయ సంబంధిత సందేహాలను శాస్త్రజ్ఞులతో నివృత్తి చేసుకునే ఈ సదవకాశాన్ని వినియోగించు కోవలసిందిగా వారు కోరారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిల్ నిర్వహించిన సీఐ సంజీవ్



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై9:** పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీట్ ఉన్న వ్యక్తులను తొర్రూర్ సిఐ సంజీవ్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ స్టేషన్ కి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్ వివరాలు వారు ప్రస్తుతం ఏం పని చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు రౌడీ షీట్ ఓపెన్ అయినప్పటి నుండి మరల వారి మీద ఏమైనా కేసులు నమోదు అయ్యాయా అని ఆరా తీశారు.రౌడీ షీట్ ఉండి మళ్లీ కేసులు నమోదు అయితే వారి మీద పీడీ యాక్ట్ పెడతామని తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ హెచ్చరించారు. అలానే రౌడీషీట్ నమోదు జరిగి కేసు కోర్టులో కొట్టివేస్తే పై అధికారుల అనుమతితో రౌడీషీట్ క్లోజ్ చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఏజీపీగా బండపల్లి వెంకన్న గౌడ్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై9:** తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ తొర్రూర్ కు చెందిన సీనియర్ న్యాయవాది బండపల్లి వెంకన్న గౌడన్ను ప్రభుత్వం నియమించింది.తొర్రూర్ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బండపల్లి వెంకన్న 1995లో బార్ కౌన్సిల్లో అడ్వకేట్గా ఎన్రోల్మెంట్ పొంది 1995 నుంచి హనుమకొండ కోర్టులో, 2000 సంవత్సరం నుంచి 2009వరకు మహబూబాబాద్ కోర్టులో,తొర్రూర్ కోర్ట్ ఆవిర్భావం నుంచి తొర్రూర్ కోర్టులో సీనియర్ లాయర్గా విధులు నిర్వహిస్తూ అనేక సివిల్, క్రిమినల్ కేసుల్లో వాదించడం జరిగింది.సీనియర్ న్యాయవాదిగా పేరు పొందిన ఆయన తొర్రూర్ ఏ జిపిగా నియమితులు కావడం పట్ల పలువురు న్యాయవాదులు హర్షావ్యక్తం చేస్తున్నారు.



## గిరిజన ఆడబిడ్డల పండుగ సిత్లా భవాని

**- ఘనంగా నిర్వహించిన మహబూబ్ నాయక తండా వాస్తవ్యులు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై9:** మండల కేంద్ర లోని మహబూబ్ నాయక్ తండ గ్రామ పంచాయతీ లో ఘనంగా సీత్ల భవాని పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది.అలాగే గిరిజన బిడ్డ భూక్యా నరేష్ మాట్లాడుతూ...బంజారాలు



పవిత్రంగా నిర్వహించే మొదటి పండుగ సిత్ల పండుగ బంజారాల సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత శిత్లా భవాని పండు గను నిర్వహిస్తారు. వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రజలకుండా శిత్ల భవాని కాపాడుతుందని బంజారా విశ్వాసం పశువు,సంపద వృద్ధి చెందాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని, అడవి సంపద తరగకుడాదనీ సిత్లా మాతకు మొక్కలు చెల్లిస్తారు. తండాల్లో జీవనం సాగిస్తున్నారు వారిలో పెద్ద మనుషులతో చర్చించి ఆషాడంలో ఒక మంగళవారం ఎంచుకొని శిథిల పండుగను నిర్మిస్తారు ఈ పండుగ ఏటా మంగళవారం రోజు మాత్రమే నిర్వహించడం జరిగింది. భూక్యా నరేష్,బాలు ఏరియా,ప్రమీల,విజయ తండ వాసులు గ్రామస్తులుపాల్గొన్నారు.

# ఎస్సై శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

**- తప్పుచేసిన వారికైన శిక్ష పడాలి - కోటి రూపాయల నజరానాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి - ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఈదునూరి యాకయ్య**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై9:** ఇటీవలేత్య చేసుకున్న ఎస్సైనివాస్ ప్రభుత్వ పని ఒత్తిడితో ఉన్నతా ధికారుల వేధింపుల కారణంతో మృతి చెందిన అశ్వరావుపేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ శ్రీనివాస్ మృతికి కారకులు అయ్యిన వారిని కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి బట్టి.విక్రమార్కను ఈదునూరి యాకయ్య ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ డిమాండ్ చేసాము అని తెలియజేశారుప్రభుత్వ తీవ్ర పని ఉన్నతాధికారుల వేధింపులు



తట్టుకోలేకనే ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని పోలీస్ వ్యవస్థలో ఇలాంటి దారుణమైన సంఘటన జరగడం అత్యంత విచారకరమనీ తెలియజేశారు అలాగే తాను పని ఒత్తిడిలో అనుభవిస్తున్న ఒత్తిడిని ఉన్నత అధికారి వేధింపులని తట్టుకోలేక ఎవరికీ చెప్పుకోలేక విసుగెత్తి తనకు తానే ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోవడం ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమైన సంఘటన. అని ఒక దళిత యువ ఎస్సై నీ మానసికంగా వేధించి ప్రాణాలు కోల్పోయే స్థితికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని.దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాం. అని తెలియజేయడం జరిగింది అంతే కాకుండాఎస్సై శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని,వారి కుటుంభానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని,వారి కుటుంబానికి భరోసా కల్పించి,ఎస్సై భార్యకు ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మరియు ఉపముఖ్యమంత్రి, భట్టి విక్రమార్కలను ఎమ్మార్పీఎస్ టీఎస్ దళిత సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం అనితెలియజేయడం.

## సీతక్కకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**- తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పట్టణంలో ముందుకు నడిపించాలి**

**- కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్**

**తొలి అక్షరం/బయ్యారం,జూలై9:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) పుట్టినరోజు సందర్భంగా బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు వడ్లమూడి సురేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గోగినేని సీతారామయ్య ఈ రోజు ములుగు జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని బొకే ఇచ్చి సాల్వతో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సీతక్కతో మాట్లాడుతూ మంత్రివర్యులుగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు నడిపించాలని, రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏబీవీపి 76వ ఆవిర్భావ దినోత్సవం

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై9:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్( ఏబీవీపి )76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ఈరోజు తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్వహించారు అదేవిధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వెంకటేశ్వర కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.కార్యక్రమంలో ముఖ్య అత్యధిక ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగధారి సిద్దు పాల్గొని మాట్లాడుతూ...స్వాతంత్ర్యం అనంతరం విద్యార్థుల లో దేశభక్తిని పురిగొల్పి వారిని ఈధేశాభివృద్ధికి పాటుపడేవిధంగా జాతీయ పునర్నిర్మాణం లక్ష్యం గా 1949జులై9న డిల్లీ యూనివర్సిటీ లో స్థాపించిన ఏబీవీపి నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం గా ఆవిర్భవించింది అని తెలిపారు.గత డబ్బై ఐదు ఏళ్ళుగా విద్యారంగం లో నెలకొన్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేసి విద్యార్థుల పక్షాన కొట్లాడి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిన ఏబీవీపి హాస్టల్ల దుస్థితి పై స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్స్ లపై అనేక పోరాటాలు చేశామని తెలియజేయడం జరిగింది విద్యార్థులు ఏబీవీపి చేపట్టే అనేక కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపి పూర్వ కార్యకర్తలు డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఏబీవీపి పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె కుమార్ పెండ్యాల గణేష్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ ఏబీవీపి నాయకులు మహేష్ సాయి రవి శివ మనోజ్ ఇమ్రాన్ హర్ష అక్షయ శివాని శిరీష అనూష హారతి సరిత లతో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



